వుదయం



## 100 పడుకల హాస్పిటల్ లో రక్షణ కరువు..

## పూర్తి స్తాయి వైద్య సేవలు తక్షణమే అందించాలి

**జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**



(అలంపూర్ అక్టోబర్ 13 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా లో ఉన్న 100 పడుకల హాస్పిటల్ లో రక్షణ కరువు అని జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ మధ్యనే హాస్పిటల్ లో పాములు, కొండ చిలువలు హాస్పిటల్లోకి రావడం సర్వ సాధారణంగా కనిపిస్తూన్నాయని తెలిపారు.హాస్పిటల్ పూర్తిఅయి 20 నెలలు ఐన కేవలం అరకొర వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తిత్వం చేశారు.100 మంది కి పైగా సిబ్బంది ఉండాలి కేవలం 15 మంది మాత్రమే ఉన్నారు. అదేవిదంగా హాస్పిటల్ లో కనీస వసతులు లేవు చివరికి లైట్స్ కూడా లేకపోవడం దారుణం అని అన్నారు. కావున వెంటనే పూర్తిస్తాయి డాక్టర్స్, అన్ని రకాల వైద్య పరికరాలు మౌలిక సదుపాయాలు, 7 %ఇ% 24 గంటలు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.

## మంగళవారం ప్రత్యేక డ్రై డే ను పాటించాలి

**ఇందిమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి**

**– తదితర పంటలకు కనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ హైమావతి**



సిద్దిపేటబీ 13 అక్టోబర్ (వుదయం ప్రతినిధి) ఎక్కువగా దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఈనెల 14వ తేదీ మంగళవారం ప్రత్యేక డ్రైడే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల ప్రభావంతో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందకుండా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో పంచాయతీ మరియు మున్సిపల్, వైద్యానికి శాఖ సహకారంతో మంగళవారం డ్రై డే నిర్వహించి విద్యా, గృహాలలో డ్రై డే ను పాటిస్తూ నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకునేలా ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని చాలా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంలో సాంబారుకు బదులు పచ్చిపులుసు పెడుతున్నారని, కచ్చితంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు కోతకు వచ్చాయని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను సమకూర్చి సక్రమంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా పంటల వారీగా ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ కూడా త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టిఐ వారోత్సవాలను నిర్వహించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగం పెంచాలని, నిర్మాణాలు పూర్తయిన సబ్ సెంటర్లు, పీహెచ్సీల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హామీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగలక్ష్మమ్మ ని పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు



(అలంపూర్ అక్టోబర్ 13 వుదయం ప్రతినిధి ) కర్నూల్ జిల్లా కేంద్రంలోని సహస్ర హాస్పిటల్ నందు ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన జోగులాంబ గద్వాల జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గోపాల్ తల్లి నాగలక్ష్మమ్మ చెయ్యికి సర్జరీ కావడం జరిగినది .విషయం తెలుసుకున్న అలంపూర్ శాసనసభ్యులు విజయుడు వెళ్లి పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయం నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





(గద్వాల అక్టోబర్ 13 వుదయం ప్రతినిధి ) :జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ వివిధ వార్డ్ సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను గద్వాల శాసనసభలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.మొత్తం 11 మంది లబ్ధిదారులకు 3లక్ష 500 రూపాయలు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను ముదిరాజ్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, సుదర్శన్, రిజ్వాన్, కురుమన్న, సంగాల నర్సింహులు, దౌలన్న లక్ష్మన్న, నాగేంద్ర యాదవ్, ప్రవీణ్ బాలాజీ, యోగి, ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



అదృష్టమైన యువకుడు భాను ప్రసాద్

నిజాంసాగర్, అక్టోబర్ 13 (వుదయం ప్రతినిధి): మహమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల భాను ప్రసాద్ అనే యువకుడు ఆదివారం మధ్యాహ్నం 11 ఈస్టఆదివారం మధ్యాహ్నం 11: 30 గంటలకు ఇంటి నుండి కనిపించకుండా పోయాడని పోలీసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సదరు యువకుని ఆచూకీ కొరకు గాలిస్తుండగా తుంకిపల్లి నిజాంసాగర్ ప్రధాన కాలువ కట్ట వద్ద కనిపించాయని, యువకుని తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటా... వారి కష్టాలను నా కష్టాలుగా బావిస్తా..

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



(గద్వాల అక్టోబర్ 13 వుదయం ప్రతినిధి) నూతన ప్రెస్ క్లబ్ హడక్ కమీటీ ఎన్నికైన సందర్భంగా కమిటి సభ్యులు అందరు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా హడక్ కమిటీలో ఎన్నికైన సభ్యులు శ్రీనివాస్, గొకరన్న, లోకేష్, రాఘవా బంగారు,ముస్తఫాలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని సన్మానించారు.అలాగే కమిటి సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టులందురూ ఎమ్మెల్యేను సన్నానించి వారి సమస్యలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ జర్నలిస్టులకు అన్నివిధాలా నా సహాయ,సహకారాలు ఉంటాయని ప్రస్తుతం గద్వాల జర్నలిస్టులకు ఉన్న ప్రధాన ఇండ్ల సమస్య తీర్చడానికి కృషీ చేస్తనని ఎమ్మెల్యే హమి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు,ప్రజా ప్రతినిధుల, తదితరులు పాల్గోన్నారు.

## రూ.251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి.

**శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది..**

**వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



ఎస్ ఎస్ తాడ్వాయి అక్టోబర్ 13( వుదయం ప్రతినిది) :అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్పార్లమెంటు సభ్యులు ,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి వలు సూచనలు చేశారు.అనంతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ....మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల



నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ ఆర్గనైజర్ లపై కేసు నమోదు చేయాలి

**జిల్లా కలేక్టర్ కి వినతిపత్రం అందజేసిన గూడెందొడ్డి రైతులు**



(గద్వాల అక్టోబర్ 13 వుదయం ప్రతినిధి) డబ్బులు ఇవ్వకుండ రైతులను ఇబ్బంది పెడుతున్న సిడ్ ఆర్గనైజర్ల పైన క్రిమినల్ చర్యలు తిసుకొవాలని జోగులాంబ గద్వాల జిల్లా ధరుర్ మండలం గూడెందోడ్డి రైతుల కొరారు.ఈమేరకు సోమవారం జిల్లా కేంద్రంలొని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలేక్టర్ బియం.సంతొష్ కి వినతిపత్రాన్ని అందజేశారు. పైసలు చెల్లించాకుండా రైతులను అన్యాయానికి గురిచేస్తున్నారని విన్నవించారు.వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని, మాకు రావాల్సిన రూపాయలను వెంటనే ఇప్పించాలని కలేక్టర్ ని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ**




మహబూబ్ నగర్ అక్టోబర్ 13( వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు.సమావేశంలో జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,ఆర్.డి. ఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు వీరంరాజుకు ఘనంగా సన్మానించిన మిత్రులు



సత్తుపల్లి అక్టోబర్ 13 (వుదయం ప్రతినిధి) వేంసూర్ మండల కేంద్రంలో

తమతో పాటు కలిసి పదవ తరగతి చదువుకున్న మిత్రుడైన వీరం రాజుకు ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్ష పదవి వచ్చిన సందర్భంగా మిత్రులందరు కలసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో జీవి నరసింహ, హరీష్, నాగరాజు, చిట్టిబాబు,రామకృష్ణ, రఫీ, మనేశ్వర రావు, సుజాత, కుమారి పాల్గొన్నారు.

## బాలిక మృతి పై అధికారులతో విచారణ చేపట్టిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ అక్టోబర్ 13( వుదయం ప్రతినిధి) మహబూబ్ నగర్ మండలం రామిరెడ్డి గూడ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,కళాశాలలో ఇంటర్మీడియర్ మొదటి సంవత్సరం చదువుతున్న యు.ప్రియాంక సోమవారం ఉదయం 7.10 నిమిషాల ప్రాంతంలో గురుకుల కళాశాల హాస్టల్ బాత్ రూం కిటికీ కి ఉరి వేసుకుని చనిపోయిన ఘటన పై అధికారులతో విచారణ జరుపనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.ఉదయం 10.15 గంటల ప్రాంతంలో ఆమె మృత దేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి తరలించినట్లు అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విద్యార్థిని మృత దేహాన్ని ఉంచిన ఐ సి. యు వార్డ్ కు వెళ్ళి విద్యార్థిని తండ్రి యు.నాగయ్య ను పరామర్శించి విచారం వ్యక్తం చేశారు.సంఘటన గురించి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ తో మాట్లాడి తెలుసుకున్నారు.జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రంగా అజ్మీరా తో మాట్లాడి మృత దేహానికి పోస్ట్ మార్టం నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిర్వహణలో పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యం

## - ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



**సిద్దిపేట 13 అక్టోబర్ (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట జిల్లాలో సోమవారం నేతాజీ పబ్లిక్ స్కూల్ మైత్రివనం విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు ట్రాఫిక్ పోలీసులు నిర్వహించే విధుల గురించి వాడుతున్న టెక్నాలజీ మరియు ఎక్విప్మెంట్స్ గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను పోలీసులతో కలిపి ట్రాఫిక్ పాయింట్ల విధులలో భాగస్వామ్యం చేయడానికి సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత గురించి అవగాహన కల్పించడం. పోలీసుల ట్రాఫిక్ నిర్వహణ విధానాలను విద్యార్థులకు పరిచయంచేయడం. డ్రైవర్లు మరియు పాదచారులలో ట్రాఫిక్ క్రమశిక్షణను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. 8 నుండి 11వ తరగతి విద్యార్థులను, వారి శారీరక సామర్థ్యం, ఆసక్తి, ఆధారంగా ఎంపిక చేస్తాము. తల్లిదండ్రుల అనుమతి అవసరం ఎన్ సి సి, స్టూడెంట్ పోలీస్ క్యాడెట్స్ వంటి క్లబ్‌ల సభ్యులకు ప్రాధాన్యత ఉంటుంది ట్రాఫిక్ నియమాలు, సిగ్నల్స్, భద్రతా పరికరాల వినియోగం, ప్రథమ చికిత్స,లో శిక్షణ అందించబడుతుంది. విద్యార్థులు రిఫ్లెక్టివ్ జాకెట్లు, గ్లోవ్స్, క్యాప్‌లు, గుర్తింపు కార్డులు ఇస్తాము. ట్రాఫిక్ పోలీసులు, నిరంతరం వీరిని పర్యవేక్షిస్తారు. విద్యార్థులు ప్రజలకు ట్రాఫిక్ నియమాల పై అవగాహన కల్పించడం, ప్లకార్డులు ప్రదర్శించడం, పాదచారులకు సలహాలు ఇవ్వడం వంటి వాటిలో పాల్గొంటారు. విద్యార్థులు రహదారి భద్రతా అవగాహన ర్యాలీలు, పాంప్లెట్‌ల పంపిణీ, వంటి కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో రహదారి భద్రతపై అవగాహన పెరుగుతుంది. డ్రైవర్లు, పాదచారులలో ట్రాఫిక్ క్రమశిక్షణ మెరుగుపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నరేష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సిద్దిపేట ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేట షీ టీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణపేటకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ పురస్కారాలు



**నారాయణపేట అక్టోబర్ 13 (వుదయం ప్రతినిధి)** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర టి ఆర్ ఎస్ ఎం ఏ (ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో బెస్ట్ టీచర్ అవార్డులను హైదరాబాద్ పంజాగుట్ట ఆడిటోరియంలో అందించారు. నారాయణపేట జిల్లా నుంచి కృష్ణగోకులం స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డితో పాటు శ్రీహంసవాహిని స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్‌లు ఎంపికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉన్నత మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించి, బొకే, జ్ఞాపిక అందజేశారు. కార్పొరేట్ పాఠశాలల కంటే బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్‌లో చక్కటి బోధన జరుగుతుందని, చదువుతోపాటు క్రమశిక్షణ, మానవత విలువలు అందిస్తున్నారని గుర్తు చేశారు. నేటి కాలంలో విద్యను పొందే విద్యార్థులు వారి జీవితంలో స్థిరపడే విధంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ ఎం ఏ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు, కోశాధికారి జయసింహ గౌడ్, గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ

## - విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు -జిల్లా కలెక్టర్ కె హైమావతి



**సిద్దిపేట 13 అక్టోబర్ (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం బద్దిపడగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు. పప్పు బెండకాయ తో సాంబారు , గుడ్డు మాత్రమే వండారని కామన్ డైట్ మెనూ లో భాగంగా ఇంకో కూర వండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం మధ్యాహ్న భోజన ఉద్దేశం అని తెలిపారు. వంట సరుకులు, చేసిన కూర పర్యవేక్షణ మరియు భవనం పైనుండి నీరు కారుతున్నా పట్టించుకోవట్లేదని ప్రిన్సిపల్ పద్మ పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల్లో ఇంత నిర్లక్ష్యంగా ఉన్నందుకు గాను కఠిన చర్యలు తీసుకోవాలని డిఈఓ కీ ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థుల తో రోజు ఆహారం మంచిగా పెడుతున్నారనీ ఆరా తీశారు. విద్యార్థులకు వడ్డించే ప్రక్రియను పరిశీలిస్తూ అన్నం సాంబారు సరిపడినంత పెట్టుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. ఆహారం సరిపడినంత తినాలని పారవేయకూడదని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తింటూ విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. బాగా తినాలని తింటేనే చదువుకోడానికి శక్తి వస్తుందని జీవితం లో ఒక లక్ష్యం పెట్టుకోని చదవాలని మంచి క్రమశిక్షణ అలవాట్లతో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కూరల్లో రుచి మెరుగుపరచాలని వంట సిబ్బందిని హెచ్చరించారు. విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిపెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి

## - నివాళులర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ



**బెల్లంపల్లి, అక్టోబర్13 (వుదయం ప్రతినిధి)** బెల్లంపల్లి పట్టణంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన సిపిఐ దివంగత నేత కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగి నాలుగుసార్లు బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు మరి ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలకు వారి అమూల్యమైన సేవలను అందించారని కొని యాడారు, ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాముడు లక్ష్మణ్ గుండా మల్లేష్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది, పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ.. 5వ వర్ధంతి జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీ కార్యాలయాల్లో జరుగుతున్నాయని గుండ మల్లేష్ గారు నాటి నుండి తుదిశ్వాస వరకు బడుగు బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేశారని గుండా మల్లేష్ మన మధ్యలో లేకపోవడం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి తీరని లోటుగా ఏర్పడతా ఉన్నది, 1983,1985 1994 మరియు కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గంలో ఒకసారి మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన గుండా మల్లేష్ భూమిలేని వారికి భూమి ఇచ్చి ఇల్లు లేని వరకు ఇండ్లు పంచినారు ప్రస్తుత రోజుల్లో సర్పంచ్ గా కౌన్సిలర్‌గా గెలిచిన వాళ్లే కోట్లకు పరిగెత్తుతుంటే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుండా మల్లేష్ అవినీతికి తావు లేకుండా నిస్వార్థంగా ప్రజా శ్రేయసుకు పాటుపడినటువంటి గుండా మల్లేష్ ని ఆదర్శంగా తీసుకొని పార్టీ శ్రేణులు కూడా నిస్వార్థంగా ప్రజా ప్రయోజనాలపై పాటుపడాలని వారన్నారు, ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకృష్ణ కమిటీ మన్మోహన్ సింగ్ సోనియాగాంధీ ముందు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సిపిఐ పార్టీ శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాదాన్ని వినిపించి ఆనాడు రాష్ట్ర సాధనలో శక్తివంచనకు తావులేకుండా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది, మరియు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనలేని సేవలందించినటువంటి గుండా మల్లేష్ ఈ రోజు మనలో లేవకపోవడం చాలా బాధాకరమని వారన్నారు మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ గూటకపు ఎన్కౌంటర్లు జరిగినా అమరుల పార్థివ దేహాలను వారి యొక్క కుటుంబాలకు అప్పగించి అంతిమయాత్రలు పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండేవారని, కార్మికుల కోసం కర్షకుల కోసం సంఘటిత అసంఘటిత కార్మికుల కోసం రాజీలేని పోరాటాలు చేశారని తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశ సాధనలో గుండా మల్లేష్ ఎనలేని సేవ చేశారని వారన్నారు, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య గారు మాట్లాడుతూ ఆనాటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వం మరియు గుండ మల్లేష్ చేసినటువంటి పోరాటాలు గుర్తుతెచ్చుకొని మరి ఈనాటి ప్రస్తుత పరిస్థితులలో గుండా మల్లేష్ గారు లేని లోటు కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో కామెర మల్లయ్య మాజీ ఎంపీపీ, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, డి హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం, అంకుశం సీనియర్ నాయకుడు మూల శంకర్ గౌడ్, బెల్లంపల్లి పట్టణ కౌన్సిల్ సభ్యులు బండారి శంకర్, శనిగారపు రాజేందర్,స్వామి దాస్,రత్నం ఐలయ్య, ప్రభుదాస్, గుండ ప్రశాంత్ గుండా శంకర్ , గోలేటి రాయలింగు, కే తిరుపతి, బియ్యాల పద్మ, బూర్ల సమ్మయ్య, లక్ష్మి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ డివిజన్ ఎన్నికల ప్రచారంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**పరకాల అక్టోబర్ 13 వుదయం ప్రతినిధి** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ ఛత్రపతి శివాజీ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఓటువేయాలని ఓటర్స్ మద్దతు కోరుతూ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# వాహనం ఢీకొని బాలిక మృతి



**నిజాంసాగర్, అక్టోబర్ 13 (వుదయం ప్రతినిధి):** నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెందిన మీ ఆదరి మధుర శ్రీ(03) అనే బాలిక అశోక్ లేలాండ్ వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మధుర శ్రీ తన ఇంటి ముందు మూత్ర విసర్జనకు వెళ్లే సమయంలో అటుపై వేగంగా వచ్చిన అశోక్ లేలాండ్ టీజీ17 టి2435 నెంబర్ గల వాహనం అకస్మాత్తుగా మధుర శ్రీ ని ఢీకొని ఆమెపై నుండి వాహనం వెళ్ళింది తీవ్రంగా గాయపడ్డ ఆమెను చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించిన అనంతరం ఇంటికి తీసుకువెళ్లగా ఆరోగ్యం మరింతగా క్షమించి ఆమె మృతి చెందినట్లు వారి కుటుంబీకులు పేర్కొన్నారు. ఈ ఘటనలో వాహన యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలను అధికారులు తనిఖీ చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ




**మహబూబ్ నగర్ అక్టోబర్ 13( వుదయం ప్రతినిధి)** మండల ప్రత్యేక అధికారులు,జిల్లా అధికారులు సంక్షేమ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలను ప్రతి నెల రెగ్యులర్ గా తనిఖీ లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు వారి కి కేటాయించిన సంక్షే మ వసతి గృహాలు,గురుకుల పాఠశాలలు, కె. జి.బి.వి లను ప్రతి నెల మొదటి వారం తనిఖీ లు నిర్వహించాలని,తనిఖీ రిపోర్ట్ ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను మెరుగుపరచాలని, ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మెనూ పాటించాలని,మెనూ పాటించకుంటే తనిఖీలో గమనించిన లోపాలపై షోకాజ్ జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశిం చారు. ఈ నెల 16 న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి. ఈ నెల 16 న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్ నగర్ జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి అనంతరం రాష్ట్ర గవర్నర్ ఈ నెల 16 న ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 12.30 గంటల వరకు మహబూబ్ నగర్ పాలమూరు యూనివర్సిటీ చాన్సలర్ గా స్నాతకోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం 2.10 గంటల నుండి 2.45 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్,టి.బి.అధికారులతో,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించనున్నారు.తర్వాత 2.45 గంటలకు రచయితలు, కళాకారులు, ప్రముఖులతో ముఖాముఖిలో పాల్గొంటారని తెలిపారు..గవర్నర్ పర్యటనకు అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రోటోకాల్ ఏర్పాట్లు ఆర్ డి. ఓ,తహశీల్దార్,బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ అదనపు ఎస్.పి., స్టాల్లు ఏర్పాట్లు డి.ఆర్.డి ఓ.,మెప్మా పి.డి,డయాస్ మున్సిపల్ కమిషనర్‌లు పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు.సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు



**మంథని అక్టోబర్ 13 (వుదయం ప్రతినిధి)** మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పలు కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ఓదార్చారు మండల కేంద్రమైన ముత్తారం గ్రామంలో పింగిలి మాణిక్యమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, పరామర్శించి ఓదార్చారు. ఒడెడ్ గ్రామంలో కంకణాల లక్ష్మీ, పూదరి స్వరూప, దాసరి ఓదమ్మ, ఎర్రవెల్లి లింగారావులు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు అనారోగ్యంతో బాధపడుతున్న అల్లాడి రవీందర్ రావు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. వారి వెంట ముత్తారం మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**పరకాల అక్టోబర్ 13 వుదయం ప్రతినిధి** పరకాల సీసీ ఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సోమవారం పరకాల వ్యవసాయ మార్కెట్‌లో వినతిపత్రం ఇచ్చిన వరంగల్ ఉమ్మడి జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షుడు వరికెల కిషన్ రావు. ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు ఎన్నో కష్ట, నష్టాలకు ఓర్చుకొని రైతులు పంటను పండించారు. పంట చేతికి వచ్చి 20 రోజులు అవుతున్న పత్తిని అమ్ముకుందామంటే ఇప్పటివరకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం తాము పండించిన పత్తికి లాభాలు రాకున్నా పెట్టుబడి డబ్బులైన వస్తే చాలు అనే పరిస్థితిలో పత్తి రైతులు ఉన్నారు. మార్కెట్‌లో పత్తి మద్దతు ధర రూ.8,110/- ఉండగా రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను దళారులకు రూ.4 వేల నుండి 5,500 వరకు విక్రయించి మద్దతు ధర రాకపోవడంతో మోసపోతున్నారు. పత్తికి ఎటువంటి షరతులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా పత్తి కొనుగోలు చేసే కేంద్రాల ఏర్పాటు చేయించాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో రూ.40కోట్లతో ఏటీసీ సెంటర్ ఏర్పాటు

## - పుట్టపాకలో శ్రీపాద స్మారక బస్ షెల్టర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని అక్టోబర్ 13 (వుదయం ప్రతినిధి)** గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు మంథనిలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను 40 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం సాయంత్రం మంథని మండలం పుట్టపాక గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు తమ సొంత నిధులతో నిర్మాణం చేసిన స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ను ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ తో నిరుద్యోగ యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఇందులో చదువుకునే విద్యార్థులకు వారి కుటుంబం పై భారం పడకుండా రూ .2వేల స్టైఫండ్ ఇస్తామన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతోమంది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి ముందుకు తాగుతున్నామన్నారు. మహబూబ్ పల్లి నుంచి తోటగోపయ్యపల్లి వయా లక్ష్మీపూర్ కు రైతుల సౌకర్యార్థం రోడ్డు నిర్మించాలని కొత్త శ్రీనివాస్- రమాదేవి దంపతులు అడిగిన వెంటనే 2028 లోగా రోడ్డు నిర్మించి ఓట్లు అడుగుతానని శ్రీధర్ బాబు వాగ్దానం చేశారు. పుట్టపాక గ్రామంలో గల్లి గల్లి కి సిమెంట్ రోడ్లు, చేతి పంపులు, నల్లాలు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పుట్టపాక నుంచి మహబూబ్ పల్లి బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. పుట్టపాకలో బస్సు షెల్టర్ ను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ ప్రాంత ప్రజలు నీరాజనం పలికారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబుకు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ముందుగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుదుదుల వెంకన్న, టీజిఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆజీ%శీ%ఖాన్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, పెద్దిరాజు ప్రభాకర్, రావిక%శీ%టి సతీష్ కుమార్, కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, నాయకులు పేరవేన లింగయ్య,శ్రీరాంబట్ల శ్రీనివాస్, శ్రీపతి బానయ్య, జనగామ నర్సింగరావు, సేగ్గం రాజేష్, వోడ్నాల శ్రీనివాస్, సాధుల శ్రీకాంత్, చాట్లపల్లి సంతోష్, ఎడ్ల శ్రావణ్, కన్నూరి సుదర్శన్, సవాయి గణేష్ అయిలి శ్రీనివాస్, హుసేన్ భీ, ఆరెల్లి కిరణ్ గౌడ్, రేపాక శ్రీకాంత్, ఆర్డీవో సురేష్ ఎమ్మార్వో, ఆర్టీసీ డిఎం, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం : వాసిరెడ్డి రామనాథం



**మధిర, అక్టోబర్ 13(వుదయం ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి అంకితభావం వల్లనే తెలంగాణలో 188000 సభ్యత్వాలు నమోదు చేయగలిగామని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ యంయల్ఏ బక్కని నర్సింహులు, ఖమ్మం పార్లమెంటు టిడిపి ఇంచార్జ్ వాసిరెడ్డి రామ నాదం పేర్కొన్నారు.మధిర నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన ఖమ్మం టిడిపి పార్లమెంటరీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా దివాళా తీసిన రాష్ట్రాన్ని చంద్రబాబు ప్రస్తుతం గాడినపెట్టే పనిలో వున్నారని,త్వరలోనే తెలంగాణపై కూడా దృష్టి పెడతారని చెక్కు చెదరని కార్యకర్తల మనోబలంతో పార్టీ పునర్వైభవం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు నున్నా నర్సిరెడ్డి మాట్లాడుతూ,తెలంగాణలో టిడిపి అధికార ప్రస్థానం ఖమ్మం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్, రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు,టిడిపి లీగల్ సెల్ బాధ్యులు మల్లెంపాటి అప్పా రావు,మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు మాట్లాడారు. ఐటిడిపి రాష్ట్ర బాధ్యులు వేమూరి సునీల్, తెలుగుయువత రాష్ట్ర బాధ్యులు యలమంచిలి శివ, మండలాల టిడిపి అధ్యక్షులు దోమందుల సామేలు, మార్నీడి పుల్లారావు,చెరుకూరి చలపతిరావు.నున్నా తాజుద్దీన్,తేలుకుంట్ల శ్రీను నాయకులు వంగాల రామకోటి,చట్టు వెంకటేశ్వర్లు, మేడా వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, ఐటిడిపి అనుమోలు సతీష్, గద్దల ప్రకాశరావు, చటారి ముసలి, వాసిరెడ్డి ప్రకాశరావు, వాసిరెడ్డి ఉపేంద్ర, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి, యడవల్లి నాగభూషణం.

## విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం

-కవర్ల కట్టడికి కార్యాచరణేది?

-పట్టించుకోని సంబంధిత అధికారులు

లక్షెట్టిపేట, అక్టోబర్ 13 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీలో పెద్ద



ఎత్తున ప్లాస్టిక్ విని యోగం జరుగు తోంది. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను వ్యాపా రులు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న దుకా ణాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించడం లేదు. 40 మైక్రాన్లు (మందం) కంటే తక్కువ పాలిథీ న సంచులను వాడకూడదు. తెలుపు కవర్లు తప్ప (నలు పు, నీలం) రంగు కవర్లు వాడటానికి ఆస్కారం లేదు. వాటిని వ్యాపారులు రహస్య ప్రాంతాలు, గోదాముల్లో నిల్వచేసి ఇక్కడి నుంచి గ్రామీణ ప్రాంతాలతో పాటు బార్లు, రెస్టారెంట్లు, మటన్ షాపులు, చికెన్ షాపులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కూరగాయల విక్రయ వ్యాపారులకు, కిరాణ షాపులకు సప్లయి చేస్తున్నారు.ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు చేస్తున్న వ్యాపారుల పై మాత్రం అధికారులు దాడులు నిర్వహించకపోవడంతో ప్లాస్టిక్ కవర్లు పట్టణంలో విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. మున్సిపల్ అధికారులు నిషేధిత ప్లాస్టికన్ను వాడితే జరిమానాలు విధిస్తామని, ఆయా దుకాణాలను సీజ్ చేస్తామని చెబుతున్న మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యావరణ పరిరక్షణ కోసం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైద్యుడి కుటుంబాన్ని పరామర్శ

### మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ కుమార్

ధర్మపురి అక్టోబర్ 13(వుదయం విలేకరి):



ధర్మపురి పట్టణ వాస్తవ్యులు కస్తూరి.రాంకిషన్ కుమారుడు కస్తూరి.జగదీశ్ చంద్ర ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందగా విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగదీశ్ చంద్ర కుటుంబ సభ్యులను పరా మర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సంఘనబట్ల.దినేష్ ఉన్నారు.

## సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు పరకాల

**అక్టోబర్ 13 వుదయం ప్రతినిధి** పరకాల సీసీ ఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సోమవారం పరకాల వ్యవసాయ మార్కెట్ లో వినతిపత్రం ఇచ్చిన వరంగల్ ఉమ్మడి జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షుడు వరికెల కిషన్ రావు. ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు ఎన్నో కష్ట, నష్టాలకు ఓర్చుకొని రైతులు పంటను పండించారు. పంట చేతికి వచ్చి 20 రోజులు అవుతున్న పత్తిని అమ్ముకుందామంటే ఇప్పటి వరకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం తాము పండించిన పత్తికి లాభాలు రాకున్నా పెట్టుబడి డబ్బులైన వస్తే చాలు అనే పరిస్థితిలో పత్తి రైతులు ఉన్నారు. మార్కెట్ లో పత్తి మద్దతు ధర రూ.8,110/- ఉండగా రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను దళారులకు రూ.4 వేల నుండి 5,500 వరకు విక్రయించి మద్దతు ధర రాకపోవడంతో మోసపోతున్నారు. పత్తికి ఎటువంటి షరతులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా పత్తి కొనుగోలు చేసే కేంద్రాల ఏర్పాటు చేయించాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికుల నాయకుడు లంక దాసరి అశోక్ రైతులు నాయకులు సురావు బాపూరావు సురావు కిషన్ రావు కోడం రవీందర్ రఘుపతి పలువురు పాల్గొన్నారు.




## సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

### జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ



**మహబూబ్ నగర్ అక్టోబర్ 13( వుదయం ప్రతినిధి)** ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి కార్డియాక్ అరెస్ట్ జరిగి వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుంచి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇలా 6 సార్లు ఇవ్వడం (30:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు జిల్లాలోనూ ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంపై గ్రామాల నుంచి పట్టణాల దాకా అందరిలోనూ అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్ లు డా మను ప్రియ,డా.శివ కాంత్ లు ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పద్మజ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శశికాంత్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి నిశ్చితార్థానికి రావాలని ముఖ్యమంత్రి కి ఆహ్వానం

**రాష్ట్ర బిజెపి నేత తల్లోజు ఆచారి**

కల్వకుర్తి అక్టోబర్ 13 (వు దయం ప్రతినిధి) తన కుమారుడి నిశ్చితార్ధానికి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని రాష్ట్ర బిజెపి నేత మాజీ బీసీ కమిషన్ మెంబర్ శ్రీ తల్లోజు ఆచారి ఆహ్వానించారు హైదరాబాదులో జూబ్లీహిల్స్ ల ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి ఈనెల 31న తన కుమారుడైన తల్లోజి భరత్ నిశ్చితార్థం కార్యక్రమానికి రావాలని సీఎం గారిని ఆహ్వానించారు అనంతరం ఆమనగల్ మండల్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నాలుగు మండలాలకు కూడలి అయినటువంటి ఆమనగల్ లో సబ్ రిజిస్టర్, మరియు ఎస్ టి ఓ, ఆర్ టి ఏ, కార్యాలను ఆమనగల్ లో ఏర్పాటు చేయాలని ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, బీసీ కమిషన్ మాజీ మెంబర్ తల్లోజి ఆచారి గారు, రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు అసిఫ్ అలీ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి ఆనంద్ గారు ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది, మేరకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు వెంటనే ఈ కార్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ మెంబర్ శ్రీ తల్లోజి ఆచారి గారు రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసిఫ్ అలీ గారు రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి ఆనంద్ ఉన్నారు..

## కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమావేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి

-ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీ సొసైటీలకు నిధుల మంజూరు పై హర్షం వ్యక్తం



ధర్మపురి అక్టోబర్ 13(వుదయం విలేకరి):వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధి కారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ, బీసీ సొసైటీలకు రూ.20 కోట్ల చొప్పున మైనారిటీ, ఎస్టీ సొసైటీలకు రూ.10 కోట్ల చొప్పున మొత్తం రూ.60 కోట్లు మంజూరు చేయడం హర్షణీయ మన్నారు.దీని ద్వారా ఏదైనా పాఠశాల, కళాశాలలో అత్యవసరమైన చిన్నచిన్న పనులు చేపట్టేందుకు సంబంధిత ప్రిన్సిపాళ్లు ,కార్యదర్శికి ప్రతిపాద నలు పంపిస్తే, కార్యదర్శి నేరుగా ప్రిన్సిపాళ్లకు నిధులు ఇచ్చే వెసలు బాటు కలిగిందన్నారు.

## బిజెపి మండల ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు గడ్డం మహేందర్ అకస్మాత్తుగా మృతి



ఊర్కొండ అక్టోబర్ 14 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఉ రుకొండ మండలం మండల కేంద్రంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు గడ్డం మహేందర్ అకస్మాత్తు మరణం నికార్సైన కార్యకర్త లక్ష్యంసమాజంలో ఆత్మగౌరవం కోసం ఆరాటపడి.నువ్వు ఎత్తుకున్న జెండా కోసం కడవరకు నిలబడి.కటిక పేదరికాన్ని కడుపులో మోస్తూ ఆత్మగౌరవం కోసం ఆరాటపడ్డ నేస్తమా. గెలుపుని అందుకోలేక ఓటమిని అంగీకరించలేక మధ్యలోనే అసువులు బాసిన మిత్రమా నరేంద్ర మోడీ చేపట్టినటువంటి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉరుకొండ మండలంలో ఎంతోమందికి సిలిండర్లు పంపిణీ చేయడంలో మొట్టమొదటి పాత్ర నీదేనేమోఅదే కాకుండా మండలంలోని వృద్ధులకు నేత్రాల అవయవాలు ఆపరేషన్ చేస్తూ ఎంతోమందికి కనుచూపు తెచ్చినటువంటి మొదటి పాత్ర నీదేనేమోఅలాగని నీ పోరాటం నీ ఆరాటం నీ శ్రమ వృధా కాదు గడ్డం మహేందర్ దాన సంస్కారాలకు ఆర్థిక సహాయంగా భారతీయ జనతా పార్టీ ఉరుకొండ మండల శాఖ10000/-రూపాయలు వారి భార్యకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా మండల నాయకులు మరియు కార్యకర్తలు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బాణసంచా అనుమతులు తప్పనిసరి

ఎస్పీ



సూర్యాపేట అక్టోబర్ 13 (వుదయం ): దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా అమ్మకందారులు అధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే టపాసుల విక్రయాలు జరగాలన్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదకర సంఘటనలను నివారించడంలో భాగంగా ఈచర్యలుతీసుకుం టున్నట్లు ఆయన తెలిపారు.

అనుమతిని లేకుండా టపాసులు దుకాణాలు పెట్టినట్లయితే వారిపై ఎక్స్‌ప్లోసివ్ యాక్ట్ ప్రకారం కట్టిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాల మధ్య కనీస దూరం పాటించాలని అగ్నిమాపకు పరికరాలు సిద్ధంగా ఉ ండాలన్నారు. విద్యుత్తు లైన్ల వద్ద బాణసంచానిర్వహించొద్దని మైనర్లకు విక్రయంలో పాల్గొన్నట్లయితే చర్యలు తప్పు అన్నారు.

## కరాటే పోటీలో మెరిసిన కేరళ ఇంగ్లీష్ మీడియం ఆణిముత్యం...

కోరుట్ల అక్టోబర్ 13 (వుదయం ప్రతినిధి) తేదీ 12 10 2025 ఆదివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆధ్వర్యంలో కరాటే స్టేట్ సెలక్షన్స్ ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించారు ఈ పోటీల్లో కోరుట్ల పట్టణ కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న అబ్దుల్ ముజీబ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రిన్సిపాల్ సెలిన్ భారీ చైర్మన్ ఎంఏ



ఆది అబ్దుల్ ముజీల్ ను అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ ఆత్మరక్షణకు శారీరక అభివృద్ధికి ఈ రోజుల్లో విద్యార్థులందరికీ కరాటే విద్య అవసరమని కరాటే ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రిన్సిపాల్ సెలిన్ భారీ చైర్మన్ ఆది ఉపాధ్యాయ ఉ పాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## క్రీడల్లోనూ వెల్ఫేర్ విద్యార్థినుల ప్రభంజనం

### హ్యాండ్‌బాల్ లో చాంపియన్ టైటిల్ కైవసం చేసుకున్న టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి (ఉమెన్) వరంగల్ వెస్ట్ విద్యార్థులు





హనుమకొండ, అక్టోబర్ 13(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ యూనివర్సిటీ ఇంటర్‌కాలేజియేట్ టోర్నమెంట్ (ఉమెన్) 2025లో వెల్ఫేర్ విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు. అక్టోబర్ 11 నుండి 13 వరకు బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజీలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ, వరంగల్ వెస్ట్ విద్యార్థినులు హ్యాండ్‌బాల్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. జట్టు చూపిన సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పట్టుదల విశేషంగా ప్రశంసలు అందుకుంది. విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ గోలి శ్రీలత గారు, సిబ్బంది అభినందించారు. "మన విద్యార్థినులు విద్యలోనే కాకుండా క్రీడలలోనూ తమ ప్రతిభను చాటడం గర్వకారణం. ఈ విజయం వారికి మరింత ఆత్మవిశ్వాసం నింపుతుంది" అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## హైదరాబాద్‌లో బాణసంచా అక్రమ నిల్వలపై దాడులు

హైదరాబాద్: నగరంలోని మలక్‌పేటలో బాణసంచా అక్రమ నిల్వపై పోలీసులు దాడులు నిర్వహించారు. శాలివాహననగర్‌లోని ఓ దుకాణంలో మందుగుండు సామగ్రి నిల్వచేస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. రూ.8 లక్షల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు.

## ప్రధానికి రైతుల కృతజ్ఞతలు

## ఉత్తమ రైతుకు ఘన సన్మానం

నారాయణపేట టౌన్ అక్టోబర్ 13( వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం పిఎం దన ధాన్య కృషి యోజన పథకం ప్రారంభించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో రైతులు ప్రధాని నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. జాజపురం రైతు వేదికలో వ్యవసాయ రైతులందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వము పీఎం ధనధాన్య కృషి యోజన పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా ఆ పథకం ద్వారా లబ్ది పొందేందుకు అందరు రైతులు ఒక ఎఫ్ పి ఓ ప్రారంభించాలని జాజ పురం పరిసర గ్రామాల రైతులందరూ నిర్ణయించారు. ప్రయోజనం పొందాలంటే వ్యవసాయ అనుబంధంగా ప్రభుత్వం చేపట్టిన కేంద్ర పథకం పీఎం ధన ధాన్య కృషి యోజన పథకం కింద ఒక సహకార సంఘం గా ఏర్పడి మన వ్యవసాయ అభివృద్ధి కొరకు వ్యవసాయ భూములు సాగు కొరకు వ్యవసాయంలో కొత్త కొత్త వంగడాలు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించడానికి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పడానికి వ్యవసాయంలో పనిముట్లు యంత్ర పరికరాలు ప్రభుత్వ రాయితీ ద్వారా పొందు పొందటానికి అవకాశం ఉంటుందని అన్నారు. అందులో భాగంగా వెనకబ డిన నారాయణ పేట జిల్లాను దేశంలో ఈ పథకానికి అర్హులుగా ఎన్నుకోవడం జరిగినదనీపేర్కొన్నారు.ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవడానికి చాలా అనుకూలంగా ఉన్నది అని తెలియపరుస్తూ సమావేశంలో లక్ష్మీకాంత్ మాట్లాడుతూ సభ్యులుగా సంఘంలో చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ 2000 రూపా యల ద్వారా సభ్యత్వం పొందాలి ప్రతినెల వంద రూపాయలు తో సంఘం నడుపుకోవటానికి పొదుపు చేయాలనీ సూచించారు.ప్రభుత్వ ఆదేశానుసారము సంఘం నడిపినట్లు ప్రభుత్వంతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ అన్నారు. ఈ ప్రాంతంలో రైతుల భవిష్యత్తు మార్చడా నికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్న సందర్భంగా పార్ల మెంట్ సభ్యురాలు డీకే అరు ణమ్మ పిలుపుమేరకు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఈ ప్రాంతంలో సంఘం ఏర్పాటు చేసుకోవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నది. ఉత్తమ రైతుకు ఘన సన్మానం....పి ఎం ద ధాన్య కృషి యోజన పథకం ప్రారంభోత్సవానికి వెళ్లి వచ్చిన మక్తల్ నియోజక వర్గం గొల్లపల్లి గ్రామ రైతు కురుమయ్య రైతులు ఘనంగా సన్మానించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న సందర్భంగా ఆయనకు వ్యవ సాయ శాఖ నుండి ఢిల్లీ లో జరిగే పీఎం ధనధాన్య కృషి యోజన పథకానికి ఆహ్వానం అందిన సందర్భంగా ప్రభు త్వం విమానంలో పంపించిందని కార్యక్రమంలో మక్తల్ ఊట్కూర్ నారాయణ పేట దామరగిద్ద మండలాల రైతులు పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి పీఠానికి తీవ్ర పోటీ

## -ఆశావహుల్లో అక్బర్ ఖాన్,చల్ల తిరుపతి రెడ్డి



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 13(వృదయం ప్రతినిధి): జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠానికి తీవ్రమైన పోటీ నెలకొంది. జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం మహాదేవపూర్ మండలం నుండి సీనియర్ నాయకులైన అక్బర్ ఖాన్,చల్ల తిరుపతి రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు జిల్లాలోని వివిధ మండలాల నుండి పలువురు నేతలు అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించి భంగపడ్డ వారు సైతం డీసీసీ బరిలో ఉన్నారు. అయితే ప్రస్తుతం అధ్యక్ష పదవి ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ పెద్దలు పరిశీలకులను నియమించగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ,రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులపై ఆధారపడుతున్న అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందో అంటూ సర్వత్రా ఆసక్తిగా మారింది.ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు ప్రధాన అనుచరుడుగా ఉన్న ప్రస్తుత రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి కి దక్కగా ఈసారి పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు దరఖాస్తుల స్వీకరణ మొదలుపెట్టి అధ్యక్షుని ఎంపిక స్థాయి నాయకుల పర్యవేక్షణలో ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక పార్టీ గ్రాఫ్ పెంచుకోవడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా పార్టీ బలోపేతానికి కృషిచేసిన విధేయులకే డీసీసీ పదవి ఇవ్వాలన్న సంకల్పంలో పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తున్నది.అయితే డీసీసీ ఎంపికలో పార్టీలో సీనియారిటీ, గత అసెంబ్లీ ఎన్నికల్లో పనితీరు, సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిసింది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో సత్తా చాటేలా.. బాధ్యతతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారినే ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. నేతలను సమన్వయం చేసే సమర్థత ఉందా? వంటి అంశాలను కూడా పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓటర్లను ప్రభావితం చేసే సామాజిక వర్గంతోపాటు నేతల ఆర్థిక బలాబలాలు తదితర విషయాలను సైతం పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలిసింది రాష్ట్ర రాజకీయాల్లోనే మంథని నియోజకవర్గానికి ప్రత్యేకత ఉంది.మంథని నియోజకవర్గం అటు పెద్దపల్లి జిల్లాతో పాటు భూపాలపల్లి జిల్లాలో కూడా ఉండడంతో మంథని నియోజకవర్గానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో ఇటు మంథని నియోజక వర్గం లోని మహాదేవపూర్ మండలానికి చెందిన నాయకులు చల్ల తిరుపతిరెడ్డి, అక్బర్ ఖాన్ లు జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు.ఇదిలా ఉండగా భూపాలపల్లి నియోజకవర్గం నుండి పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, చల్లూరి మధు,గాజర్ల అశోక్,విశ్లావత్ దేవన్,క్యాతరాజు సాంబమూర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. జిల్లా అధ్యక్ష పదవి దక్కితే రెండు జిల్లాల్లోనూ చక్రం తిప్పే అవకాశం ఉండడంతో పార్టీ కోసం కష్టపడ్డ వారికే అవకాశాలు ఉంటాయని ఇక బరిలో నిలిచిన వారు స్థానిక ఎమ్మెల్యేలతో పాటు కీలక నేతలతో ఎవరికి వారుగా తీవ్రంగా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం లోని రెండు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యం తోపాటు మంత్రి సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి గా కీలక పదవులు ఉన్న నేపథ్యంలో మహాదేవపూర్ నుండి జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న తిరుపతిరెడ్డి, అక్బర్ ఖాన్ కు అవకాశాలు కలిసి వచ్చేలా ఉన్నాయి. దీంతో మండలం నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి బరిలో ఉన్న ఇద్దరు నేతలు గత మూడు దశాబ్దాలుగా వివిధ పదవుల్లో కొనసాగి అనుభవం గడించి అధ్యక్ష పదవికి అన్ని రకాల అర్హతలు ఉన్నాయని వీరిలో అధ్యక్ష పదవి ఎవరిని వరించిన కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు మండలానికి అభివృద్ధికి కృషి చేస్తారని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శ్రీను బాబు మహాదేవపూర్ మండలానికి అవకాశం కల్పిస్తారని మండల వ్యాప్తంగా చర్చలు సాగుతున్నాయి.

# మద్దతు ధరకే ధాన్యం కొనుగోళ్లు ఇల్లంతకుంట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



కరీంనగర్,అక్టోబర్13 ( వృదయం ప్రతినిధి): ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే వరి ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్,చిక్కుడువానిపల్లి, అనంతారం,ముస్కానిపేట,గాలిపెల్లి, పొత్తూరు గ్రామాల్లో ఐకేపీ,సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది ధాన్యం మద్దతు ధర పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిందని, ఏ గ్రేడ్ రకం క్వింటా రూ.2,389, సాధారణ రకం రూ.2,369కు కొనుగోలు చేయాలని నిర్దేశించిన దృష్ట్యా దీని ప్రకారమే కొనుగోళ్లు చేపడుతున్నామన్నారు. వర్షాల సాకుతో దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించే లబ్ధిపొందాలన్నారు. ధాన్యాన్ని భద్రపరిచేందుకు వీలులేకపోవడాన్ని అదునుగా చేసుకున్న కొంత మంది దళారులు పొలాల వద్దే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. దళారుల మోసాలకు గురికావొద్దని ఆయన రైతులను కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా తగు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు రాజేశం, వీరేశం, రజనీకాంత్, కె.రాంప్రసాద్, వెంకటరెడ్డి,పసుల వెంకటి, అంతగిరి, తీగల పుష్పలత, జ్యోతి, సురేందర్ రెడ్డి, మామిడి రాజు, గొడుగు హరికుమార్, సంజీవ్, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వెంకటకృష్ణ మృతికి టి జె ఎఫ్ ఘన నివాళి

- మంచి మిత్రుని కోల్పోయాం
- టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ





ఖమ్మం అక్టోబర్13 ( వృదయం ప్రతినిధి): స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టి యు డబ్ల్యూ జె టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) ఆదివారం రాత్రి తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంకటకృష్ణను ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జర్నలిస్టు వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పని చేసిన వ్యక్తి అని, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్టు వెంకటకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె . హరీష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, ఉల్లోజు రమేష్,జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు

# అటవీ పట్టాలు పొందిన రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలి



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 13(వృదయం ప్రతినిధి): అటవీపట్టాలు పొందిన రైతులందరికీ వంట రుణాలు ఇవ్వాలని మహాదేవపూర్ మండలం యూనియన్ బ్యాంక్ మేనేజర్ తోటు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కు వినతిపత్రం అందించినట్లు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు మహాదేవపూర్ పలిమల మండలాలకు సంబంధించిన ఆదివాసి రైతులు అటవి పట్టాలు పొంది ఉన్నప్పటికీ బ్యాంకుల నుండి ఎలాంటి పంట రుణాలు కల్పించకపోవడంతో ఆదివాసి రైతులు చేసిన పంటను రక్షించుకోవడానికి ప్రైవేటు గడ్డి వ్యాపారస్తుల వద్ద, మైక్రో ఫైనాన్స్ వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని ఆరుగాలం కష్టపడి పండించిన పంట మొత్తం తీసుకున్న అప్పు తీర్చడానికి సరిపోవటం లేదని అదేవిధంగా ఫెర్టిలైజర్స్ షాపులలో ఉద్దెర ఖాతాలు పెట్టి మందులు తీసుకొని మోసపోతున్నారని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అటవీ పట్టాలకు పంట రుణాలు ఇస్తావుంటే ఈ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇవ్వక పోవడం ఈ దుస్థితికి కారణం ఎవరు అని ప్రశ్నించారు అప్పుల ఊబిలో కోరుకుంటున్న రైతులను కాపాడాల్సిన కనీస బాధ్యతను కూడా అధికారులు ఇక్కడి పాలకులకు లేకపోవడం సిగ్గుచేటన్నారు, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు మాజీ ఉపసర్పంచ్ మడే సత్యనారాయణ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్ది.శేఖర్, రామినేని రాజబాబు తోలం బిక్షపతి మేడే సురేష్ జనగామ ముత్తయ్య తదితరులు ఉన్నారు.

# జర్నలిజం నూతన పాఠ్య ప్రణాళిక 2025-26 ఆమోదం!



హనుమకొండ, అక్టోబర్ 13(వృదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ( బి ఓ ఎస్) సమావేశం సోమవారం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించబడింది. ఈ సమావేశానికి విభాగాధిపతి డాక్టర్ ఆది రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో బి.ఏ. మొదటి సంవత్సరం (ప్రథమ, ద్వితీయ సెమిస్టర్) 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య ప్రణాళికను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మార్గదర్శకత్వంలో సరికొత్త సిలబస్ రూపకల్పన చేసి, సభ్యుల ఏకగ్రీవ ఆమోదం పొందింది. సమావేశంలో ఓస్మానియా విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ సతీష్, తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ శాంత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుండి డాక్టర్ యాదగిరి, అలాగే శివకుమార్, సుధాకర్, డాక్టర్ పుల్లా రమేష్, హరికుమార్ తదితర బోర్డ్ సభ్యులు పాల్గొన్నారు. సిలబస్‌లో సమకాలీన మీడియా ధోరణులు, కొత్త కమ్యూనికేషన్ టెక్నాలజీలు, మరియు జర్నలిజం రంగంలో వస్తున్న మార్పులు ప్రతిబింబించబడినందుకు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. విభాగాధిపతి డాక్టర్ ఆది రెడ్డి , సభ్యుల విలువైన సూచనలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కొత్త సిలబస్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, వృత్తిపరమైన అవగాహనను పెంపొందిస్తుందని తెలిపారు.

# మద్యం బకాయిలు వెంటనే చెల్లించాలి

- పరిశ్రమకు చెల్లించాల్సిన బకాయిల రూ.3,151 కోట్లు, అందులో రూ.2,300 కోట్లు ఏడాదికి పైగా పెండింగ్‌లో




హైదరాబాద్, అక్టోబర్ 13(వృదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణలో మద్యం సరఫరాదారులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐఎస్డబ్ల్యూఏఐ), బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ), కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజ్ కంపెనీస్ (సీఐఏబీసీ) ప్రతినిధులు డిమాండ్ చేశారు. రూ.3,151 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రిటైల్ లైసెన్స్ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఈ బకాయిలు చెల్లించేందుకు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. గత ఏడాది నుంచి రూ.2,300 కోట్లకు పైగా బకాయిలు చెల్లించకపోవడంతో అనేక కంపెనీలు ఆర్థిక ఒత్తిడిలో ఉన్నాయన్నారు. ఈ ప్రభావం సరఫరా వ్యవస్థపై పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించకపోతే మద్యం సరఫరా కొనసాగించడం కష్టమవుతుందన్నారు. ఇది రాష్ట్ర ఆదాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఈ నెల చివర్లో జరగనున్న రిటైల్ లైసెన్స్ పునరుద్ధరణ టెండర్ ప్రక్రియ ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.3,000 కోట్లకు పైగా ఆదాయం లభించనుందన్నారు. ఆ మొత్తాన్ని బకాయిలు తీర్చేందుకు వినియోగించాలని కోరారు.తెలంగాణ ఆల్కోబెవ్ పరిశ్రమ ప్రస్తుతం అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందన్నారు. ఎందుకంటే, తెలంగాణ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీఎస్బీసీఎల్) చెల్లింపుల్లో ఆలస్యం చేస్తుందన్నారు. ప్రస్తుతం బకాయిల మొత్తం రూ.3,151 కోట్లు దాటిందన్నారు. అందులో రూ.2,300 కోట్లకు పైగా ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ పరిస్థితి కారణంగా సరఫరా సంస్థలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో, ఆపరేషనల్ నష్టాలలో కూరుకుపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న అడ్వాన్స్ ఎక్సైజ్ డ్యూటీని 30 నుంచి ఒక్క శాతానికి తగ్గించాలని కోరారు. ఇది తాత్కాలిక చర్యగా పరిశ్రమకు వర్కింగ్ క్యాపిటల్ లభ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఆల్కోబెవ్ అమ్మకాల ద్వారా రూ.38,000 కోట్ల ఎక్సైజ్ ఆదాయం లభించిందన్నారు. ఇది గత ఐదేళ్లలో 13 శాతం సిఏజిఆర్ (సంవత్సరానికి సగటు వృద్ధి రేటు)తో గణనీయంగా పెరిగిందన్నారు. ఆల్కోబెవ్ రంగం రాష్ట్రానికి మొత్తం ఆదాయంలో 32 శాతం వాటాతో అత్యధిక సహకారం అందించే రంగం అన్నారు. తయారీ, రవాణా, అనుబంధ పరిశ్రమలు, రిటైల్ రంగాల్లో వేలాది ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. నీటి సంరక్షణ, ఆరోగ్యం, నైపుణ్య అభివృద్ధి వంటి సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల ద్వారా కూడా సేవలు చేస్తున్నామన్నారు. ఆర్థిక, సామాజిక ప్రాముఖ్యత ఉన్నా పరిశ్రమ ప్రస్తుతం అనేక సవాళ్లు, ఆర్థిక ఒత్తిడుల నడుమ సతమతం అవుతుందన్నారు. ఇది పరిశ్రమ దీర్ఘకాల స్థిరత్వానికి ప్రమాదం కలిగించే పరిస్థితి అన్నారు. గత రెండు వారాలుగా తెలంగాణ ప్రభుత్వంలోని సీనియర్ మంత్రులు, అధికారులను, ముఖ్యంగా ఎక్సైజ్ మంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితి తీవ్రతను వివరించామన్నారు. బకాయిలను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ చర్య ద్వారా నిధుల లభ్యత మెరుగవడం, పరిశ్రమపై నమ్మకం పునరుద్ధరించబడడం, అంతరాయం లేకుండా సరఫరా కొనసాగడం, ఎక్సైజ్ వ్యవస్థ విశ్వసనీయత బలోపేతం అవడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి అత్యధిక ఆదాయం అందించే ఈ రంగం ఆర్థికంగా నిలబడేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఏడాదికి పైగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రాధాన్యతతో వెంటనే చెల్లించాలన్నారు. అప్పుడు మాత్రమే పరిశ్రమ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా సరఫరా కొనసాగించగలదని సూచించారు. 2025 డిసెంబర్‌లో కొత్త రిటైల్ లైసెన్సులు అమల్లోకి వచ్చిన తర్వాత, పండుగ సమయంలో అమ్మకాలు సుమారు 1.5 రెట్లు పెరగవచ్చని అంచనా ఉందన్నారు. అయితే, పాత బకాయిల సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, పరిశ్రమ సరఫరాను కొనసాగించడం కష్టమవుతుందన్నారు. దీని ప్రభావం సరఫరాదారులపై, వినియోగదారులపై మాత్రమే కాకుండా, ప్రభుత్వానికి కూడా ఆదాయపరంగా నష్టం జరుగుతుందన్నారు. పండుగ సీజన్ డిమాండ్ తీరాలంటే, సరఫరాదారుల వద్ద తగిన ఆర్థిక వనరులు ఉండాలని పేర్కొన్నారు.

# తోట సుధాకర్ కు సీపీఐ, ఎస్టీయూ నాయకుల పరామర్శ





హనుమకొండ, అక్టోబర్ 13(వృదయం జిల్లా ప్రతినిధి) : టీయూడబ్ల్యూజే హన్మకొండ జిల్లా జనరల్ సెక్రటరీ, ప్రజాపక్షం దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ తోట సుధాకర్ తల్లి తోట వెంకటమ్మ ఈ నెల 5న అనారోగ్యంతో మృతి చెందగా పలువురు సీపీఐ, ఎస్టీయూ, అయిప్సో నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోట వెంకటమ్మ మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరారు. సుధాకర్ సోదరులను,కుటుంబాన్ని పరామర్శించి వారి మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపిరెడ్డి సుధాకర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కామగోని రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు దానం, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, జిల్లా నాయకులు యేషబోయిన శ్రీనివాస్, అయిప్సో జిల్లా నాయకులు డాక్టర్ రాజ్ సిద్దార్థ, నేదునూరి శ్రీహరి,పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.